సైనికుడికి ఘన స్వాగతం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

ఆపరేషన్ సింధూర్లో పాల్గొని సెలవుపై స్వగ్రామం వేమగిరి గట్టుకు వస్తున్న బిఎస్ఎఫ్ ఎస్ఐ రేగుళ్ల దేవానందంకు శనివారం ఘన స్వాగతం లభించింది. మధురపూడి విమానాశ్రయంకు వచ్చిన ఆయనకు స్నేహితులు, సన్నిహితులు స్వాగతం పలికి అక్కడ నుంచి వేమ గిరి గట్టు వరకూ ర్యాలీగా తీసుకొచ్చారు. ఈ సందర్భంగా దేవానందం మాట్లాడుతూ యు ద్ధంలో భాగస్వాములైనందుకు ఎంతో గర్వంగా ఉందన్నారు. స్థానిక కాటన్ బాలుర జడ్పి హైస్కూల్ 1982 ఎస్ఎస్సి బ్యాచ్ పూర్తి విద్యార్థులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

సైనికునికి స్వాగతం చెబుతున్న స్థానికులు

మాది పేదల ప్రభుత్వం

- జూన్లో అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పథకాలు ప్రారంభం
- ప్రజావేదిక సభలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

ప్రజావేదికకు హాజరైన ప్రజలు, ఇన్సెట్లో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

ప్రజాశక్తి - అమలాపురం, కాట్రేనికోన, ముమ్మిడివరం

తమది పేదల ప్రభుత్వమని, వారి సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తున్నామని సిఎం చంద్రబాబునాయుడు అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాట్రేనికోన మండలం చెయ్యేరులో శనివారం నిర్వహించిన ప్రజా వేదిక సభలో ఆయన పాల్గొన్నారు. ఉపాధి హామీ శ్రామికులు రత్నమ్మ, మరియమ్మలకు స్వయంగా పింఛన్లను అందించారు. అనంతరం ఆయన మాట్లాడారు. దేశంలోనే అధిక మొత్తంలో పింఛన్లను ఇచ్చే రాష్ట్రంగా ఎపి నిలిచిందన్నారు. భాగవతుడు కనికరిస్తే భవిష్యత్తులో పెన్షన్లు పెంచుతామన్నారు. మూడు నెలల లోపు పింఛను తీసుకునే వెసులుబాటు కల్పించామన్నారు. జూన్ 1 నుంచి రేషన్ దుకాణాల ద్వారా రేషన్ పంపిణీ చేస్తామన్నారు. వికలాంగులకు, వృద్ధులకు ఇంటివద్దనే రేషన్ సరుకులు పంపిణీ చేస్తామన్నారు. రేషన్ వద్దనుకునే వారికి డిబిటి పద్ధతిలో నగదు ఇస్తామన్నారు.

కోనసీమ ప్రజలు ఎక్కువగా రైస్ తినడం వల్ల డయాబెటీస్కు గురవుతున్నారన్నారు. డయాబెటిస్ వల్ల పోలిశెట్టి దుర్గాప్రసాద్ కాలు కోల్పోయాడని అతనికి పింఛను మంజూరు చేస్తున్నామని తెలిపారు. బిటెక్ చదివిన అతని కుమార్తె సత్య అనితకు ప్రభుత్వం తరఫున రూ.1.50లక్షల ఆర్థిక సాయం చేసి ఉద్యోగం ఇస్తామన్నారు. బిఎస్సి కంప్యూటర్స్ చేసిన సాయిలక్ష్మీచంద్రకు కూడా ఉద్యోగం ఇచ్చే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. ఈ ఏడాది జూన్లో డిఎస్సి నిర్వహించి 16,347 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయనున్నామని తెలిపారు. తల్లికి వందనం పథకం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ రూ.15 వేలు చొప్పున జమ చేస్తామని, అన్నదాత సుఖీభవ కింద అర్హులైన ప్రతి రైతుకూ ఏటా రూ.20 వేలు ఇస్తామన్నారు. మత్స్యకారుల పొట్టగొట్టే 217 జీవను రద్దు చేశామన్నారు. త్వరలో నియోజకవర్గానికో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేస్తామన్నారు. చేనేత ఉత్పత్తులపై జిఎస్టి రీయింబర్స్మెంట్కు ఉత్తర్వులు ఇచ్చామన్నారు. పవర్ లూమ్లకు 500, హ్యాండ్ లూమ్కు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు. గీత కార్మికులకు 10 శాతం మద్యం దుకాణాలు కేటాయించామని తెలిపారు. ఎస్సి వర్గీకరణ ద్వారా సామాజిక న్యాయం సాధించామన్నారు. దేవాలయాల్లో బ్రాహ్మణులు, నాయీ బ్రాహ్మణులను పాలకమండళ్ల సభ్యులుగా నియమించామని తెలిపారు. దీపం పథకం కింద ఆడబిడ్డలకు 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామని తెలిపారు. ఇకపై ప్రతి నాలుగు నెలలకు ఉచిత గ్యాస్ డబ్బులు జమ చేస్తామని తెలిపారు.

ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో రైతుల ఖాతాలకు డబ్బులు జమ చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వంలో పంచాయతీలకు రూ.990 కోట్లు బకాయిలను తాము ఇచ్చామన్నారు. డిప్యూటీ సిఎం పవన్కళ్యాణ్ ఒక్క రోజులోనే అన్ని పంచాయతీల్లో పనులు ప్రారంభించారని తెలిపారు. పల్లె పండుగ కింద రూ.4,500 కోట్లు వెచ్చించి 30 వేల పనులకు శ్రీకారం చుట్టామన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల 94 పథకాలను కేంద్రం ఇచ్చిన డబ్బులు దారి మళ్లించి రాష్ట్రాన్ని బ్లాక్ లిస్ట్ లో పెట్టే పరిస్థితి తెచ్చారన్నారు. వారు దుర్వినియోగం చేసిన డబ్బులు తిరిగి చెల్లించి కేంద్ర పథకాలు పునరుద్ధరించామన్నారు. ప్రతి ఇంటిపై సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు చేసి విద్యుదుత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. 35 లక్షల కుటుంబాలకు సౌర విద్యుత్ యూనిట్లు ఇవ్వాలని లక్ష్యం పెట్టుకున్నామన్నారు. ఎస్సి, ఎస్టిలకు 2 కిలోవాట్ల వరకు సౌర ప్యానెళ్లు ఉచితంగా ఇస్తామన్నారు.

మహిళల భద్రతకు శక్తి టీమ్లు ఏర్పాటు చేశామని తెలిపారు. ఈగల్ వ్యవస్థ ద్వారా గంజాయి, డ్రగ్స్ నిర్మూలనకు చర్యలు చేపట్టామన్నారు. అధికారంలోకి రాగానే చెత్తపన్నును రద్దు చేశామన్నారు. టీచర్లకు మేలు జరిగేందుకు జిఒ 177ను రద్దు చేశామన్నారు. అంగన్వాడీ, ఆశాలకు రూ.1.50 లక్ష మేర గ్రాట్యుటీ ఇస్తున్నామన్నారు. పరిశ్రమల ద్వారా యువతకు ఉపాధి కల్పిస్తామన్నారు.

కోనసీమలో తలసరి ఆదాయం తగ్గిందని, అభివృద్ధిలో అనంతపురం కంటే వెనుక ఉందన్నారు. దళితుడిని పార్లమెంటు స్పీకర్ చేసిన ఘనత టిడిపిదేనన్నారు. ఇటీవల ఒక పోస్టర్ మరణాన్ని హత్యగా చిత్రీకరించి కొందరు విష ప్రచారం చేశారన్నారు. బాబాయిని చంపి గుండెపోటుగా ప్రచారం చేసి తెల్లారేసరికి నారాసుర రక్త చరిత్రగా చిత్రీకరించి ప్రచారాలు చేశారన్నారు. అంబేద్కర్, ఎన్టీఆర్, రంగా విగ్రహాలను వదలకుండా విగ్రహాల రాజకీయం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాంటి వారి ఆటలు సాగనివ్వనన్నారు.

గోదావరి మృతులకు రూ.2 లక్షల చొప్పున సాయం

ఇటీవ గోదావరి స్నానానికి వెళ్లి మృతి చెందిన 8 మంది యువకుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.2లక్షల చొప్పున ఎక్స్గ్రేషియా ఇస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. పల్లంకుర్రు, మూలపాడు బ్రిడ్జి, ముమ్మిడివరం, కాట్రేని కూడా ఆర్ అండ్ బి రోడ్డు, గోగులంకలో వంతెన నిర్మాణం చేపడతామన్నారు. కుండలేశ్వరం ఫుడ్ బ్యాంక్ ఆధునీకరణ పనులకు నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. చెయ్యేరులో సిసి రోడ్లు, డ్రెయినేజీ పనులు పూర్తి చేస్తామన్నారు. చెయ్యేరు గ్రామంలో విద్యార్థినుల కోసం బిసి రెసిడెన్షియల్ స్కూలు, కాలేజీ మంజూరు చేస్తున్నట్లు తెలిపారు.

వీడియో కాన్ఫరెన్స్లో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రశాంతి

పాఠశాలల్లో యోగా తప్పనిసరి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

పాఠశాలల్లో తప్పనిసరిగా యోగా కార్యక్రమాన్ని చేపట్టాలని కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ నుంచి జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్న రాముడు, ఇతర అధికారులతో కలిసి ఎంపిడిఒలు, మున్సిపల్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యోగాపై ప్రతి మండలంలో పోటీలు నిర్వహించాలన్నారు. మెడిటేషన్, సూర్య నమస్కారాలు, యోగాలో ఉన్న ఆసనాలను వివిధ కేటగిరీలుగా విభజించి పోటీలు ఏర్పాటు చేయాల న్నారు. అన్ని వర్గాలను భాగస్వామ్యం చేయడంలో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ, అంగన్వాడీ, వ్యవసాయ శాఖ రైతులతో యోగ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. యోగాంధ్ర కార్యక్రమంలో స్వచ్ఛందంగా ముందుకొచ్చే వారి వివరాలు ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేయాలని న్నారు. గ్రామాల్లో ఐదు సెంటర్లు కచ్చితంగా ఎంచుకుని గ్రామాల్లోని ప్రజలతో యోగా చేయించాలని తెలిపారు. మాస్టర్ ట్రైనర్స్ యోగపై సుమారు పదిమందికి తక్కువ కాకుండా యోగ పై శిక్షణ ఇవ్వాలని తెలిపారు. జూన్ 3 నుంచి పౌరులకు శిక్షణ కార్యక్రమం కోసం షెడ్యూల్ రూపొందించడం జరిగిందని, పౌరులకు శిక్షణ ఇవ్వడానికి ప్రతి గ్రామం/వార్డుకు సూక్ష్మ కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలన్నారు. వేదికలను గుర్తించి అన్ని - పబ్లిక్ అడ్రస్ సిస్టమ్, ప్రొజెక్టర్ మరియు ఇతర లాజిస్టికల్ ఏర్పాట్లు చేయండం ద్వారా యోగాంధ్ర కార్యక్రమం ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకుని వెళ్లడం సాధ్యం అవుతుందని తెలిపారు. జూన్ 8వ తేదీన సీనియర్ సిటిజన్స్తో జిల్లా, డివిజన్, మండల కేంద్రంలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టడంపై ఇప్పటి నుంచే కార్యాచరణ రూపొందించాలన్నారు. జూన్ 5వ తేదీన హరిత ఆంధ్రప్రదేశ్లో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించాలని ఆమె ఆదేశించారు. ప్రతి సొంత ఇళ్లు కలిగిన లబ్ధిదారులు పిఎం సూర్య ఘర్ పథకం సద్వి నియోగం చేసుకొనేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జెసి ఎస్.చిన్నరాముడు, డిఆర్ఒ టి.సీతారామమూర్తి, సిపిఒ అప్పలకొండ, డిఆర్డిఎ పీడీ ఎన్వివిఎస్.మూర్తి, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి కెఎన్.జ్యోతి, డిఇఒ కె.వాసుదేవరావు, తదితరులు పాల్గొన్నారు

వాణిజ్య విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా రాజా

ప్రజాశక్తి - గోకవరం

వైసిపి వాణిజ్య విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా అక్షింతల రాజా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయనను శనివారం స్థానికంగా నియోజకవర్గ ఇన్ఛార్జ్ తోట నరసింహం, యువ నాయకులు తోట రాంజీ, ఇతర నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాజా, నరసింహంను సత్కరిస్తున్న నాయకులు

ప్రశంసాపత్రాలతో విద్యార్థినులు

సృజనాత్మకతను వెలికితీసేందుకు సమ్మర్ క్లాసులు దోహదం

ప్రజాశక్తి - తాళ్లపూడి

చదువుతోపాటు విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికితీసేందుకు సమ్మర్ క్యాంపులో దోహదం చేస్తాయని మాంటిస్సోరి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ వ్యవస్థాపక కరస్పాండెంట్ వి.వి.అనీష్ అన్నారు. ప్రతీ ఏడాది నిర్వహించే సమ్మర్ క్యాంపులో భాగంగా ఈ ఏడాది నిర్వహించిన సమ్మర్ క్యాంపు కార్యక్రమం శనివారం జరి గింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి సెలవుల్లో విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికితీసేందుకు ఈ సమ్మర్ క్యాంపు ఉపయోగపడిందని అన్నారు. చదువుతోపాటు, మ్యూజిక్, డాన్స్ ప్రోగ్రాంపై తరగతులు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కూచిపూడి డాన్స్ మాస్టర్ ప్రభాకర్రావు మాట్లాడుతూ మొదటిసారిగా నిర్వ హించిన ఈ సమ్మర్ క్లాసులకు మంచి ఆదరణ లభించిందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో డాన్స్ మ్యూజిక్ క్లాసులు నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. నిర్వా హకులు మాట్లాడుతూ వచ్చే విద్యా సంవ త్సరం నుంచి విద్యార్థులకు డాన్స్, డ్రాయింగ్, మ్యూజిక్, చెస్, కరాటే వంటి వాటిలో శిక్షణ ఇస్తామన్నారు. ఈ సంవ త్సరం సమ్మర్ క్లాసులో హాజరైన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు.

యుద్ధప్రాతిపదికన ఆర్ఒబి పనులు

ప్రజాశక్తి - నిడదవోలు

నిడదవోలు పట్టణ వాసులు సుదీర్ఘ కాలంగా ఎదురు చూస్తున్న రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలని మంత్రి కందుల దుర్గేష్ అధికారులను ఆదేశించారు. శనివారం నిడదవోలు పట్టణంలో పర్యటించిన మంత్రి దుర్గేష్ స్థానిక ప్రజలు, అధికారులతో కలిసి నడుస్తూ ఆర్ఒబి పనులను, అలైన్ మెంట్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రొక్లెయిన్ పైకి ఎక్కి పనుల తీరును పర్యవేక్షించారు. స్థానిక వ్యాపారులను, వాహనదారులను అడిగి సమస్యలను ఆరా తీశారు. వర్షపు నీటికి సాధారణ మట్టి బంకమట్టిగా మారడంతో తరుచూ వాహనాలు జారుతూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, దీనికి త్వరితగతిన పరిష్కారం చూపాలని స్థానికులు కోరగా మంత్రి దుర్గేష్ స్పందించారు. ఈ సందర్భంగా డ్రెయిన్లలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని వెంటనే తొలగించే పనులు చేపట్టాలని, కాలువల్లో పడుతున్న వ్యర్థాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని తద్వారా నీరు సాఫీగా వెళ్లేందుకు చర్యలు చేపట్టాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. త్వరితగతిన ఆర్ఒబి పనులు పూర్తయితే ప్రజలకు ఎలాంటి అంతరాయం లేకుండా రాకపోకలకు ఆస్కారం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మీడియాతో మాట్లాడుతూ ఆర్ఒబి నిర్మాణ పనులు శరవేగంగా జరిగేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. గుంతల్లో నీరు నిల్వ ఉండటం, మట్టి తవ్వకం వల్ల డ్రెయిన్లు మూసుకుపోయి నీళ్లు రోడ్లపైకి వస్తున్న పరిస్థితి కనిపిస్తుందన్నారు. గడిచిన రెండేళ్లుగా స్థానిక వ్యాపారస్తులకు, వాహనదారులకు ఇబ్బందులు కలుగుతున్నాయని, తమ దృష్టికి వచ్చిందని మంత్రి తెలిపారు. త్వరగా వర్షాలు రావడంతో పనులు నెమ్మదించాయని ఇకపై వాహన ప్రమాదాలు జరగకుండా పరిష్కారం చూపించి అరికడతామన్నారు. ఈ పర్యటనలో మున్సిపల్ ఛైర్మన్ భూపతి ఆదినారాయణ, మున్సిపల్ కమిషనర్ టి.కృష్ణవేణి, అధికారులు, కౌన్సిలర్లు కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఆర్ఒబి నిర్మాణ ప్రాంతాన్ని పరిశీలిస్తున్న మంత్రి కందుల దుర్గేష్

పరిశ్రమల స్థాపనతోనే ఉపాధి అవకాశాలు

ప్రజాశక్తి - కడియం

చిన్న, మధ్యతరహా పరిశ్రమల స్థాపన ద్వారా గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలు విస్తృతంగా లభిస్తాయని ఎంఎల్ఎ గోరంట్ల బుచ్చయ్యచౌదరి అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో చిన్న, మధ్యతరగతి పరిశ్రమల ఏర్పాటుపై అవగాహన కార్యక్రమం ఎంపిడిఒ రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల ద్వారా అందించే ప్రోత్సాహాలను వినియోగించుకుని యువత పరిశ్రమల స్థాపన వైపు అడుగులు వేయాలన్నారు. అలాగే సీడ్ ఎపి, ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ వంటి సంస్థల సహకారంతో పరిశ్రమల ఏర్పాటులో శిక్షణ, నిధుల సమీకరణ, సాంకేతిక సహాయం వంటి అంశాల్లో పూర్తి సహకారం లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీడ్ ఎపి ఈస్ట్ గోదావరి డిస్ట్రిక్ట్ మేనేజర్ కిరణ్, విజయనగరం సెంచురియన్ యూనివర్సిటీ డీన్ డాక్టర్ అనిల్ పవర్ ప్రజెంటేషన్ చేశారు. పలువురు యువత, మహిళా సంఘాల ప్రతినిధులు ఆసక్తిగా తిలకించి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వెలుగుబంటి ప్రసాద్, సర్పంచ్ మోసిగంటి సత్యవతి, తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షులు మార్గాని సత్యనారాయణ, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు బోడపాటి గోపి, వైస్ ఎంపిపి పంతం గణపతి, నీటి సంఘం అధ్యక్షులు చిక్కాల ఈశ్వరరావు, నాయకులు చెల్లుబోయిన శ్రీనివాస్, వెలుగుబంటి నాని, ముద్రగడ జెమ్మి, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ గోరంట్ల బుచ్చయ్యచౌదరి

కార్టూ'నిజం'



నిరుపేద విద్యార్థులకు ఉచిత విద్య

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

నిరేపేద విద్యార్థులకు తమ విద్యా సంస్థలో ఉచితంగానే విద్యను అందిస్తామని పవిత్రాస్ వివేకానంద ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ వి.పవిత్ర అన్నారు. శనివారం ఆమె మండలంలోని వెలగ దుర్రు రోడ్డులోని పాఠశాలలో ప్రజాశక్తితో మాట్లాడారు. పశ్చిమగోదావరి జిల్లా వేల్పూరు, రేలంగి గ్రామాల్లో తమ పాఠశాలకు ఎంతో గుర్తింపు ఉందన్నారు. ఉండ్రాజవరంలోనూ తమ సంస్థను రెండేళ్ల క్రితం ప్రారంభించినట్లు తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరంలో అధికంగా విద్యార్థులను చేర్చుకునేలా ఏర్పాట్లు చేశామన్నారు. నర్సరీ నుంచి పదవ తరగతి వరకూ ఇంగ్లీష్ మాధ్యమంలో శిక్షణ పొంది, ఉన్నత విద్యాధికులైన ఉపాధ్యాయులచే విద్యాబోధన జరుగుతుందన్నారు. అతి సామాన్యులకు సైతం అందుబాటులో ఉండేలా, అతి తక్కువ ఫీజు మాత్రమే కాకుండా, మరీ నిరుపేద విద్యార్థులైతే పూర్తిగా ఉచితంగా నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందన్నారు. విద్యతోపాటు, క్రీడల్లోనూ ఆసక్తిని పెంచేలా విద్యార్థులను తీర్చిదిద్దుతామని అన్నారు. విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ప్రత్యేక కార్యచరణతో ముందుకు సాగుతున్నామని అన్నారు. చిన్నారుల ఇళ్లకు వెళ్లి తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నామని, స్వయంగా తల్లిదండ్రులు పాఠశాలకు విచ్చేసి, తమకు కావలసిన సమాచారం తెలుసుకోవచ్చునని అన్నారు. ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ, ఉచితంగా ఆన్లైన్ క్లాసులు నిర్వహణ, నాలుగవ తరగతి నుంచి ఐఐటి ఫౌండేషన్ కోర్స్ నేర్పించడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు అవసరమైన విశాలమైన ఆట స్థలాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఒక్కో తరగతి గదికి 25 మంది విద్యార్థులు కంటే ఎక్కువగా సంఖ్య లేకుండా చూసుకుంటున్నట్లు తెలిపారు.

కరస్పాండెంట్ పవిత్ర

ప్రెస్క్లబ్ను ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ బత్తుల బలరామకృష్ణ

ప్రెస్ క్లబ్ను ప్రారంభించిన ఎంఎల్ఎ

ప్రజాశక్తి - కోరుకొండ

నూతనంగా ఏర్పడిన కోరుకొండ ప్రెస్క్లబ్ కార్యవర్గం ప్రయివేటు భవనంలో ప్రెస్క్లబ్ను ఏర్పాటు చేసింది. ఈ భవనాన్ని ఎంఎల్ఎ బత్తుల బలరామకృష్ణ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ బలరామకృష్ణ మాట్లాడుతూ కొత్త కార్యవర్గంతో పాటు, ప్రెస్ క్లబ్ కార్యలయం ఏర్పాటు సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్లో అవసరమయ్యే సాంకేతిక, మౌలిక అవసరాలకోసం తన వంతుగా లక్ష రూపాయల ఆర్థిక సాయాన్ని ప్రకటించారు. అదేవిధంగా ప్రెస్ క్లబ్ శాశ్వత భవనం, జర్నలిస్ట్లకు ఇళ్ల నిర్మాణం కోసం కృషి చేస్తానని తెలిపారు. అదేవిధంగా వైసిపి నాయకురాలు జక్కంపూడి విజయలక్ష్మి ప్రెస్ క్లబ్ను సందర్శించి, జర్నలిస్టులకు సహాయ, సహకారమందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అడ్డాల శ్రీను, అడపా శ్రీను, కర్రి గణేష్, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు..

పొగాకు ఆరోగ్యానికి హానికరం

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

పొగాకు వాడకం ఆరోగ్యానికి అనర్థదాయకమని స్థానిక పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ ఆర్.ఉషాదేవి అన్నారు. శనివారం ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా స్థానికంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తులు ఖైని, గుట్కా, జర్దా, సిగరెట్, చుట్ట, బిడి వంటివి సేవించడం వలన వాటిల్లో ఉండే నికోటిన్ కారణంగా వాటికి బానిసలుగా మారిపోయే ప్రమాదం ఉందన్నారు. తద్వారా ఊపిరితిత్తులు దెబ్బ తిని, శ్వాస సంబంధిత సమస్యలు తలెత్తుతాయన్నారు. తద్వారా గుండె జబ్బులు, సంతానం కలగక పోవడం, కేన్సర్ మొదలగు ప్రాణాంతక వ్యాధులు వస్తాయని వివరించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఒ సుబ్రహ్మణ్యం, పిహెచ్ఎన్.కుమారి, సీనియర్ అసిస్టెంట్ నారాయణరెడ్డి, స్టాఫ్ నర్స్ సంధ్య, ఫార్మాసిస్ట్ శ్రీదేవి, హెల్త్ అసిస్టెంట్ సుబ్రహ్మణ్యం, ఎఎన్ఎంలు పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న పిహెచ్సి సిబ్బంది

'వెన్నుపోటు దినం'ను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి - గోకవరం

వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వైసిపి నియోజకవర్గ ఇన్ఛార్జ్ తోట నరసింహం పిలుపునిచ్చారు. శనివారం స్థానిక ఎస్విఆర్ ఫంక్షన్ హాల్లో వెన్నుపోటు దినం కార్యక్రమ పోస్టర్ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలకు వ్యతిరేకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఎన్నికల సమయంలో ప్రజలకు మోసపూరితమైన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక హామీలను గాలికి వదిలేశారని అన్నారు. చంద్రబాబు చేసిన మోసాలు, అరాచకాలు, అన్యాయాలకు నిరసనగా జూన్ 4న జగ్గంపేటలో నిర్వహించే వెన్నుపోటు దినం కార్యక్రమంలో పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు దాసరి చినబాబు, సుంకర వీరబాబు, గుల్లా ఏడుకొండలు, సుంకర రమణ, అక్షింతల రాజా, మడికి మైనర్బాబు, సమ్మెట మోహన్, బూల అబ్బులు, నరాల శెట్టి నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న నరసింహం

ఘనంగా కృష్ణ జయంతి వేడుక

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం, ఉండ్రాజవరం

సూపర్స్టార్ కృష్ణ, మహేష్బాబు సేవా సమితి ఫ్రెండ్ సర్కిల్ ఆధ్వర్యంలో కృష్ణ జయంతిని ఘనంగా నిర్వహించారు. శనివారం సుమారు 300 మందికి ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమ వ్యవస్థాపకులు, లయన్ డాక్టర్ గుబ్బల రాంబాబు ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కృష్ణ మానవత్వం గల గొప్ప మనిషిని, సినిమా రంగంలో అనేక మందికి సహాయం చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తనుజ్, అయ్యప్ప, ధోని, నరేష్, మణికంఠ, రాజేష్, నరేంద్ర, వినయ్, పండు తదితరులు పాల్గొన్నారు. అలాగే ఉండ్రాజవరంలో సూపర్స్టార్ కృష్ణ జయంతి సందర్భంగా పిఎంపి అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ ఎస్ఎం.జిన్నా స్వగృహం వద్ద స్థానికులకు చాక్లెట్లు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిన్నా మాట్లాడుతూ ప్రతీ ఏడాది కృష్ణ జయంతి సందర్భంగా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోమటి శ్రీరామకృష్ణుడు, కడలి నరసింహమూర్తి, బసవరెడ్డి కృష్ణ, కె.శ్రీను, అభిమానులు పాల్గొన్నారు.

రాజమండ్రిలో జరిగిన అన్నదానంలో గుబ్బల

అనాథాశ్రమంలో పుట్టిన రోజు వేడుక

ప్రజాశక్తి - నిడదవోలు రూరల్

మండలంలోని తిమ్మరాజుపాలెంలో నిర్వహిస్తున్న ఆనాథాశ్రమంలో శనివారం మానవత సంస్థ కోశాధికారి పెనుగొండ నాగవెంకటసుబ్బారావు, రోజాపద్మ మనుమరాలు పుట్టినరోజును ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మానవత అధ్యక్షులు దారపురెడ్డి సూర్యచంద్రరావు, ఉపాధ్యక్షులు అన్నంరెడ్డి కొండలరాయుడు, మాజీ అధ్యక్షులు పెనుగొండ వెంకటేశ్వరరావు, కొప్పుల వెంకటేశ్వరరావు, ఆశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

కొవ్వూరులో చోరీ

ప్రజాశక్తి - కొవ్వూరు

కొవ్వూరులోని దగ్గు వారి వీధిలో 30వ తేదీ రాత్రి నాగరాజు వెంకటరమణ అనే వృద్ధురాలి ఇంట్లో చోరీ జరిగింది. వెంకటరమణ ఒంటరిగా జీవిస్తోంది. ఈ నెల 30వ తేదీన ఎప్పటిలాగే పనులు చక్కబెట్టుకుని రాత్రి నిద్రకు ఉపక్రమించింది. తెల్లవారేసరికి బీరువాలో ఉన్న మూడు బంగారు గొలుసులు, నాలుగు ఉంగరాలు, రూ.18వేల నగదును గుర్తు తెలియని వ్యక్తులు అపహరించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని హెడ్ కానిస్టేబుల్ ఆర్ సోంమూర్తి తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

ప్రజాశక్తి - రాజానగరం

స్థానిక జాతీయ రహదారి కలవచర్ల సెంటర్లో జరిగిన రోడ్డు ప్రమాదంలో భర్త మృతి చెందగా, భార్య తీవ్రగాయాలైన ఘటన శనివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...రాజమహేంద్రవరం రూరల్ మండలం కాతేరుకు చెందిన బిక్కిన సత్యనారాయణ(70) భార్య పాపాయమ్మతో కలిసి మోటార్ సైకిల్‌పై పెద్దాపురం మండలం కట్టమూరు గ్రామంలో శుభకార్యానికి బయలుదేరాడు. మార్గమధ్యలోని కలవచర్ల సెంటర్లో విశాఖపట్నం వైపు వెలుతున్న ఐసర్ వ్యాన్ వీరి వెళ్తున్న ద్విచక్రవాహనాన్ని ఢీ కొంది. ఈ ప్రమాదంలో సత్య నారాయణ తలకు బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. తీవ్ర గాయాలైన అతని భార్య పాపాయమ్మను రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దీనిపై రాజానగరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

భార్యను వేధిస్తున్న భర్తపై కేసు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

అదనపు కట్నం తేవాలంటు తరచూ భార్యను వేధిస్తున్న భర్తపై పోలీసులు కేసు నమోదు చేశారు. వారి వివరాలు ప్రకారం. మండలంలోని ర్యాలి గ్రామానికి చెందిన పైడిశెట్టి దుర్గాభవానికి విజయవాడకు చెందిన పైడిశెట్టి వీర వెంకట దుర్గా గణేష్‌తో ఏడేళ్ల క్రితం వివాహం అయింది. వివాహ సమయంలో కట్న కానుకలతో పాటు లాంచనాలతో కాపురానికి పంపించారు. వీరి కాపురం కొన్ని సంవత్సరాలు సజావుగా సాగింది. ఇటీవల కాలంలో దుర్గా గణేష్ భార్య దుర్గభవానీని అదనపు కట్నం తేవాలంటూ ప్రతిరోజు వేధించడంతో భర్త పెట్టే బాధలు భరించలేక ఆమె శనివారం పుట్టింటికి వచ్చింది. అనంతరం ఆమె స్థానిక స్టేషన్లో ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎస్ రాము తెలిపారు .

రోడ్డు ప్రమాదంలో రైతు మరణం

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని మూలస్థాన అగ్రహారం 216(ఎ) జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో శనివారం రైతు మృతి చెందాడు. స్థానిక ఎస్ఐ ఎం.అశోక్ తెలిపిన వివరాలు ప్రకారం మూలస్థాన అగ్రహారానికి చెందిన తోలేటి నారాయణమూర్తి (44) గ్రామంలో వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. శనివారం ఉదయం తన పశువులకు దాణా నిమిత్తం సైకిల్‌పై జొన్నాడ వెళ్లాడు. అక్కడి నుంచి తిరిగి దాణా బస్తాతో తన స్వగ్రామం చేరుకునే తరుణంలో జాతీయ రహదారిపై వస్తున్నాడు. ఈ క్రమంలో వెనుకగా వస్తున్న ట్రావెల్ బస్సు సైడ్ లగేజీ డిక్కి డోర్ రైతు సైకిల్‌ను ఢీకొంది. దీంతో తీవ్ర గాయాలతో ఘటన స్థలంలోనే నారాయణమూర్తి మృతి చెందారని ఎస్ఐ తెలిపారు. స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వగానే ఎస్ఐ అశోక్ తన సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించామన్నారు. మృతదేహాన్ని స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

2న పిజిఆర్ఎస్ కార్యక్రమం

ప్రజాశక్తి - నిడదవోలు

ఈ నెల 2వ తేదీన స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ వైస్ ఛైర్‌పర్సన్ ఎన్నికను దృష్టిలో పెట్టుకుని మున్సిపల్ కార్యాలయంలో జరగాల్సిన పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఫిర్యాదు దారులు ఈ విషియాన్ని గమనించాలని కోరారు.

ముందస్తుగానే పింఛన్ల పంపిణీ

ప్రజాశక్తి - యంత్రాంగం

నిడదవోలు పట్టణంలో 4, 8 వార్డుల్లో రాష్ట్ర పర్యాటక శాఖామంత్రి కందుల దుర్గేష్ ఎన్‌టిఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్లను పంపిణీ చేశారు. వృద్ధులకు, వికలాంగులకు పింఛన్లు అందజేసి మాట్లాడారు. ప్రతీ నెలా ఒకటో తేదీనే లబ్ధిదారులకు పింఛన్ సొమ్మును అందజేయడం కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ నెల ఒకటో తేదీ సెలవు రోజు కావడంతో ప్రభుత్వం ఒక రోజు ముందుగానే పింఛన్ల పంపిణీకి శ్రీకారం చుట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ భూపతి ఆదినారాయణ, మున్సిపల్ కమిషనర్ పి.కృష్ణవేణి, అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు. **నిడదవోలు రూరల్** మండలంలోని సమిశ్రగూడెం టిడిపి గ్రామ అధ్యక్షుడు గోగిన శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఫించన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **కొవ్వూరు** పట్టణంలో ఎంఎల్ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు, మున్సిపల్ ఛైర్‌పర్సన్ భావన రత్నకుమారి, మాజీ ఎంఎల్ఎ టివి.రామారావు చేతుల మీదుగా వృద్ధులు, వికలాంగులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఛైర్మన్ సూరపనేని చిన్ని, కూటమి నాయకులు పాల్గొన్నారు.

జూన్ 30 వరకూ ప్రత్యేక డ్రైవ్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

బాల కార్మికులను గుర్తించేందుకు ఈ నెల 30వ తేదీ వరకూ ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహిస్తున్నట్లు డిఆర్ఒ టి.సీతారామమూర్తి తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లో వివిధ శాఖల అధికారులతో జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. జిల్లా టాస్క్ ఫోర్స్ ఆధ్వర్యంలో ప్రత్యేక డ్రైవ్స్ నిర్వహించడం జరిగుతుందని తెలిపారు. ప్రతీ బుధవారం కార్మిక శాఖ అధికా రులు ప్రత్యేక డ్రైవ్స్ నిర్వహించడంతో జిల్లాలో బాల కా ర్మికుల సంఖ్య గణనీయముగా తగ్గిందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా టాస్క్‌ఫోర్స్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

కన్నీటి గోదారి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

ఉప్పొంగుతూ... ఉరకలేసే గోదావరిలో అందం ఎవరినైనా కట్టిపడేస్తుంది. ఇలాంటి గోదావరిలో స్నానం చేయాలని, ఈత కొట్టాలని ఎవ్వరికైనా అనిపిస్తుంది. ఈత సరదా కొన్ని సార్లు ప్రాణాలను హరిస్తోంది. ఆయా కుటుంబాల్లో కన్నీరును నింపుతోంది. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం మండలం కమిని పంచాయతీ శివారు సలాదివారి పాలెం వద్ద గౌతమి గోదావరి నదీ పాయలో ఈ నెల 26న స్నానానికి దిగి ఎనిమిది మంది మృత్యువాత పడ్డారు. 27న పి.గన్నవరం మండలం నాగులంక శివారు పశ్చిమ గోదావరి జిల్లా పరిధిలోకి వచ్చే ఆచంట వద్ద మునిగి ముగ్గురు చనిపోయారు. వీరంతా 20 ఏళ్లలోపు వయస్సు వారే. రెండు రోజుల వ్యవధిలో చోటు చేసుకున్న ఈ విషాదఘటనలను ఉమ్మడి జిల్లా వాసులను మనస్తాపానికి గురిచేశాయి. తల్లిదండ్రులకు కడుపుకోతను మిగిల్చాయి. ఘటన జరిగిన అనంతరం అధికార యంత్రాంగం హుటాహుటిన పరుగులు తీసినా ఏ ఒక్కర్నీ రక్షించలేకపోయారు. వేసవి ఎండల తీవ్రత నేపథ్యంలో ఉపశమనం కోసం పలువురు నదిలో స్నానాలకు దిగుతున్నారు. అయితే ప్రవాహంపై సరైన అవగాహన లేక ఇలా ప్రమాదాలకు గురై ప్రాణాలను విడుస్తున్నారు. ఈ పరిస్థితులను చక్కదిద్దేందుకు అధికార యంత్రాంగం ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉన్నా ఎక్కడా అలాంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. ప్రమాదకర ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం, యువతకు అవగాహన కల్పించడం, ఆయా ప్రాంతాల్లో నిఘా వంటివి చేపడితే చాలా వరకూ ప్రమాదాలను అరికట్టొచ్చు.

రాజకీయాల్లోకి థియేటర్లు

సినీ థియేటర్ల వ్యవహారం చినికిచిని గాలివానలా మారింది. చివరికి ఇది కూడా రాజకీయాంశంగా తెరపైకొచ్చింది. జిల్లా కేంద్రంలో మొదలైన థియేటర్ల బంద్ వివాదం రాష్ట్ర వ్యాప్తంగా కలకలం సృష్టించింది. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సినిమా రిలీజ్ నేపథ్యంలో కుట్ర జరిగిందని స్వయంగా సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ ప్రెస్‌మీట్ పెట్టి చెప్పడం సర్వత్రా చర్చనీయాంశమైంది. బంద్ వ్యవహారంపై విచారణకు ఆదేశించామని, నివేదిక అనంతరం చర్యలుంటాయని ఆయన బహిరంగంగానే హెచ్చరించారు. ఆయన ఈ ప్రెస్‌మీట్ నిర్వహించిన మరుసటి రోజునుంచే థియేటర్లపై అధికారుల దాడులు జరిగాయి. జెసి స్థాయి అధికారి స్వయంగా ఈ దాడుల్లో పాల్గొన్నారు. చివరికి ఈ వివాదానికి అనుశ్రీ సత్యనారాయణను బాధ్యుడిని చేస్తూ జనసేన పార్టీ నుంచి బహిష్కరించారు. గత ప్రభుత్వం సినీ పరిశ్రమపై చిన్నచూపు చూసిందంటూ గగ్గోలు పెట్టిన పవన్ కళ్యాణ్ అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తి భిన్నంగా వ్యవహరించడంపై కార్మికవర్గాల్లోనే ఆందోళన కల్గిస్తోంది.

పన్నుల పెంపు కోసం సర్వే

ఎన్నికల హామీలు అమల్లో ఇప్పటికే ఘోరంగా విఫలమైన కూటమి ప్రభుత్వం ప్రజలపై పన్నుల మోతకు రంగం సిద్ధం చేసింది. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు పన్నుల పెంపునకు ఆదేశాలు జారీ చేసింది. ఇందులో భాగంగా సర్వే చేయిస్తోంది. ఎలాంటి సమాచారం లేకుండానే ఈ ఏడాది ఏప్రిల్ నుంచి 15 శాతం మేర పన్నులను పెంచింది. ఇప్పుడు మరో 20 శాతం పన్ను పెంపునకు సిద్ధపడుతోంది. జూన్ 15 తేదీ నాటికి పట్టణాల్లోని ప్రతి ఇంటికి సర్వే చేసి, కొలతలు తీసుకుని పన్నులు పెంచేందుకు యోచిస్తోంది. గతంలో కేంద్రంలో బిజెపి ప్రభుత్వ ఆదేశాల మేరకు వైసిపి ప్రభుత్వం ఇంటి పన్నులు విధించడానికి ఆస్తి విలువ ఆధారంగా పన్ను విధించే నూతన చట్టాన్ని తెచ్చింది. ఈ మేరకు జిఒ 198ను విడుదల చేసింది. ప్రజల ఆందోళన ఫలితంగా ప్రతి సంవత్సరం 15 శాతం మాత్రమే పెంచుతామని నాడు ప్రభుత్వం చెప్పింది. ఆస్తి విలువ ఆధారిత విధానం రద్దు చేయాలని కోరినా గత ప్రభుత్వం మొండిగా నిరాకరించింది. కూటమి పార్టీలు ఎన్నికల్లో, మేనిఫెస్టోలో ఆస్తి విలువ ఆధారిత పన్ను విధానాన్ని సమీక్షిస్తామని, పన్నుల భారాలు వేయబోమని హామీ ఇచ్చారు. కాని నేడు మాట తప్పి ప్రజలకు సమాచారం చెప్పకుండానే ఏప్రిల్ నుంచి 15శాతం ఇంటి పన్ను పెంచింది. అంతటితో ఆగకుండా ఇప్పుడు మరో 20 శాతం తగ్గకుండా పన్నులు పెంచడానికి చూస్తోంది. సర్వే ద్వారా అదనంగా చిన్న గది కట్టినా, రేకుల షెడ్డు నిర్మించినా, చిరు వ్యాపారం చేసుకుంటున్నా నిబంధనల పేర ఇంటి పన్నులను మార్చేందుకు సిద్ధపడటంపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి.

కాలువలో పూడిక తొలగించుకున్న రైతులు

ప్రజాశక్తి - కడియం

దుళ్లలో రైతులు చేపట్టిన సైపాన్ (అక్విడెక్ట్) పనులు

మండలంలోని దుళ్ల శివారులోని కాలువ వద్ద అక్విడెక్టు (సై పాన్) అధికారుల నిర్లక్ష్యంతో పూడికతో నిండిపోతుంది. అధికారుల దృష్టికి ఎన్నిదఫాలు తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోతుంది. దీంతో రైతులే కాలువలో పూడిక తీతకు శనివారం శ్రీకారం చుట్టారు. సొంత ఖర్చులతో ప్రొక్లెయిన్‌ను ఏర్పాటు చేసుకుని కాలువలో కాలువలో పేరుకుపోయిన పూడికను తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘం మాజీ అధ్యక్షుడు కంటిపూడి శ్రీనివాస్, రైతులు యన్నమని వెంకటరత్నం నాని, శ్రీరామచంద్రమూర్తి, కంటిపూడి వీరవెంకటచౌదరి, శ్రీనివాసులు మాట్లాడారు. ఓ పక్క ప్రభుత్వాలు రైతు సంక్షేమమే ధ్యేయంగా పని చెబుతున్నాయని, ముంపు నీరు బయటకు పోయే సైపాన్‌లను పట్టించుకునే అధికారులు కరువయ్యాయన్నారు. సుమారు వెయ్యి ఎకరాలు ఆయకట్టును ముంపు నుంచి కాపాడుతూ దుళ్ల శివారు మడికి నుంచి వచ్చే కాలువ అడుగు భాగంలో బ్రిటిష్ కాలం నాటి అక్విడెక్టు నిర్మాణం జరిగిందని రైతులు తెలిపారు. ఈ నిర్మాణంపైన ఉన్న పుంత రోడ్‌లో గతంలో ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లు, సైకిళ్ళు, ద్విచక్ర వాహనాలు వంటివి మాత్రమే ప్రయాణం సాగించేవని, ఇటీవల ఈ ప్రాంతంలో నర్సరీ మొక్కల హెవీ లోడ్‌తో లారీలు ప్రయాణం సాగిస్తున్నాయన్నారు. దీంతో రోడ్ కుంగి పోయి అక్విడెక్టు నిర్మాణం దెబ్బతిని పూడుకు పోవడం జరుగుతుందని రైతులు వాపోయారు. అక్విడెక్టును పటిష్ఠ పరచి, పూడిక తీసి రైతుల్ని ఆదుకోవాలని ఇరిగేషన్, డ్రెయినేజీ బోర్డ్ అధికారులకు మొర పెట్టుకున్న పట్టించుకునే వారు కరువయ్యారన్నారు. ప్రతీ ఏటా రైతులే తమ సొంత ఖర్చులతో ఈ పనులు చేపట్టు కోవడం ఎంత వరకు సమంజసమని రైతులు ప్రశ్నించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తగిన శాశ్వత పటిష్ఠ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికారులు తమ నిర్లక్ష్యాన్ని వీడకపోతే రైతులంతా ఆందోళన చేయడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు.

అండగా ఉంటా అధైర్యపడొద్దు

ప్రజాశక్తి - నిడదవోలు

బాధితులను పరామర్శిస్తున్న మంత్రి దుర్గేష్

పట్టణంలో శనివారం పర్యటించిన మంత్రి కందుల దుర్గేష్ పలు కుటుంబాలను పరామర్శించి అండగా ఉంటామని, అధైర్యపడవద్దని భరోసా ఇచ్చారు. తొలుత పట్టణంలోని 4వ వార్డులో ఇటీవల శస్త్ర చికిత్స చేయించుకుని ఆరోగ్యంగా ఇంటికి వచ్చిన గంగుల గోపియాదవ్‌ను పరామర్శించి ఆరోగ్య స్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం 8వ వార్డులో ఇటీవల గోదావరి స్నానానికి వెళ్లి ప్రమాదవశాత్తు మృతి చెందిన నెత్తి ప్రకాష్ కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ఇసుక అక్రమ రవాణాను అడ్డుకున్న గ్రామస్తులు

ప్రజాశక్తి - సీతానగరం

ఇసుకను తరలిస్తున్న లారీలను అడ్డుకున్న గ్రామస్తులు

మండలంలోని మునికూడలి గ్రామంలో దుర్గమ్మతల్లి గుడికి ఎదురుగా ఉన్న ఇసుక ర్యాంపు నుంచి జరుగుతున్న ఇసుక అక్రమ రవాణాను గ్రామస్తులు అడ్డుకున్నారు. శుక్రవారం రాత్రి ఈ అక్రమ ఇసుక రవాణాను గమనించిన గ్రామస్తులు, దళిత సామాజిక వర్గానికి చెందిన కొంతమంది యువకులు లోడుతో వెళుతున్న లారీలను అడ్డుకున్నారు. సంబంధిత వ్యవహారాన్ని మైనింగ్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఇసుక అక్రమ వ్యవహారంపై చర్యలు తీసుకుంటామని అధికారులు ఫోన్‌లో హామీ ఇవ్వడంతో కొద్ది సమయం లారీలను అడ్డుకుని అనంతరం విడిచిపెట్టారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ రెవెన్యూ, మైనింగ్, విజిలెన్స్ అధికారులు తనను ఏమీ చేయలేరని నిర్వాహకులు చెబుతున్నారని, తక్షణమే అధికారులు స్పందించి ఇసుక అక్రమ రవాణాను అడ్డుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.

రెండు లారీలు స్వాధీనం

కాటవరం ఇసుక ర్యాంపు నుంచి అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుక లారీలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. స్పెషల్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు మండల వ్యాప్తంగా ఇసుక రవాణాకు సంబంధించి తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో భాగంగా కాటవరం ఇసుక ర్యాంపు నుంచి రాజమహేంద్రవరం వైపు తరలిస్తున్న రెండు లారీలను గుర్తించారు. ఈ లారీలకు ఎటువంటి రసీదులు గానీ, అనుమతి పత్రాలు గానీ లేకపోవడంతో పోలీసులు వాటిని అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు స్వాధీనం చేసుకున్న లారీలను సీతానగరం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ కు ఫిర్యాదు

మండలంలోని సింగవరం గ్రామంలో 86 ఎకరాల విస్తీర్ణంలో జరుగుతున్న ఇసుక అక్రమ తవ్వకాలపై న్యాయవాది, మాజీ సైనికుడు సూరెడ్డి శివకుమార్ నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌కు ఫిర్యాదు చేశారు. అలాగే రాజమహేంద్రవరం మైనింగ్ ఎడి, స్థానిక తహశీల్దార్, ఎస్ఐలకు ఫోటోలు, వీడియోలతో రాతపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు శివకుమార్ శనివారం తెలిపారు. తాను చేసిన ఫిర్యాదుపై రాజమహేంద్రవరం మైనింగ్ శాఖ ఎడి నుంచి లిఖిత పూర్వకంగా ఒక లేఖ వచ్చిందని, సింగవరంలో జరుగుతున్న ఇసుక తవ్వకాలు తనకు, కలెక్టర్‌కు సంబంధం లేదని, అనకాపల్లి కలెక్టర్, ఆ జిల్లా మైనింగ్ అండ్ జియాలజీ అధికారి పరిధిలోకి వస్తాయని చెప్పడం ఆశ్చర్యకరంగా ఉందన్నారు. గతంలో చేసిన ఫిర్యాదులపై ఎటువంటి స్పందన లేకుండాపోయిందన్నారు.

ఇఒ సుబ్బారావు సేవలు స్ఫూర్తిదాయకం

ప్రజాశక్తి - కడియం

సుబ్బారావు దంపతులను సత్కరిస్తున్న ఉద్యోగులు

గత 32 సంవత్సరాలుగా వివిధ దేవాలయాల్లో విధులు నిర్వర్తించిన దేవదాయ, ధర్మాదాయ శాఖ ఎఒ సుబ్బారావు సేవలు స్ఫూర్తిదాయకమని పలువురు కొనియాడారు. మండలంలోని వీరవరం గ్రామంలో ఉన్న కోదండరామ స్వామి, రామలింగేశ్వర స్వామి ఆలయాలకు గ్రేడ్ టు ఇఒగా పనిచేస్తూ పదవి విరమణ పొందిన బహుదూర్ షా వెంకట సుబ్బారావును శనివారం రాత్రి రాజమహేంద్రవరం చందా సత్రంలో పదవీవిరమణ సత్కార సభ జరిగింది. దేవదాయ శాఖ ఉద్యోగుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి కె.నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. రాజమహేంద్రవరంలోని రామలింగ చౌడేశ్వరి స్వామి ఆలయం, గౌతమి గోరక్షణ సంఘం, ఉమా కోటిలింగేశ్వర స్వామి ఆలయాల్లో వివిధ హోదాలలో పనిచేశారని, గండి పోచమ్మ, సీతపల్లి బాపనమ్మ ఆలయాలలో మేనేజర్‌గా, కడియం మండలం జేగురుపాడు నగరేశ్వర స్వామి, జనార్ధన స్వామి ఆలయాలలో ఇఒగా పనిచేసిన సుబ్బారావు అందరి మన్ననలు పొందారని అన్నారు. ఈ సందర్భంగా సుబ్బారావు దంపతులను అధికారులు, ఉద్యోగులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా దేవాదాయ ధర్మ శాఖ ఇన్‌స్పెక్టర్ టివిఎస్.ప్రసాద్, చందాసత్రం ఇఒ శ్రీదేవి, టి.సుబ్రహ్మణ్యం, వివిధ ఆలయాల ఇఒలు శ్రీనివాసరావు, వేంకటేశ్వరరావు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఎండియు ఆపరేటర్లను పునరుద్ధరించాలి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

కూటమి ప్రభుత్వం రద్దు చేసిన ఎండియు ఆపరేటర్ల వ్యవస్థను పునరుద్ధరించాలని ఎండియు ఆపరేటర్ల యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం కోటిపల్లి బస్టాండ్ నుంచి ర్యాలీగా సబ్ కలెక్టర్ కార్యాలయానికి చేరుకున్నారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎండియు యూనిట్లు రద్దు చేస్తూ తీసుకొచ్చిన జిఒ వల్ల అనేక మంది ఆపరేటర్లు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. ఎండియు ఆపరేటర్లకు 18 నెలలు గడువు ఉన్నప్పటికీ వారిని తొలగించడం అన్యాయమని అన్నారు. ప్రభుత్వ తీసుకొచ్చిన జిఒపై కోర్టుకు వెళ్లినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో ఉపాధి కల్పించక పోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఆరే చిన్ని, సిద్ధాంతపు రవికుమార్, తానేటి రామకృష్ణ, గూటం సుశాంత్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ క్రీడాకారులుగా ఎదగాలి

ప్రజాశక్తి - కొవ్వూరు

విద్యార్థులతో ఎంఎల్ఎ ముప్పిడి వెంకటేశ్వర్లు

శిక్షణను సద్వినియోగం పరుచుకుని ఉత్తమ క్రీడాకారులుగా ఎదగాలని ఎంఎల్ఎ ముప్పిడి వెంకటేశ్వర్లు సూచించారు. స్థానిక క్రీడా ప్రాంగణంలో గత నెల రోజుల నుంచి జిల్లా వాలీబాల్ అసోసియేషన్, గౌతమి స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాలీబాల్ శిక్షణ శనివారంతో ముగిసింది. ఈ సందర్భంగా జరిగిన ముగింపు సభలో ఆయన మాట్లాడారు. గత 15 ఏళ్లుగా క్రీడాకారులకు ఉచితంగా శిక్షణ అందించడం అభినందనీయమన్నారు. క్రీడాకారులకు భోజనం, వసతి కల్పిస్తున్న అవంతి యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. అనంతరం క్రీడాకారులకు శిక్షణ ఇచ్చిన కోచ్‌లకు, క్రీడాకారులకు జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అవంతి ఫీడ్స్ ఛైర్మన్ అల్లూరి ఇంద్రకుమార్, మున్సిపల్ ఛైర్‌పర్సన్ బావన రత్నకుమారి, మున్సిపల్ మాజీ ఛైర్మన్ సూరపనేని చిన్ని, తదితరులు పాల్గొన్నారు.

యోగాను అలవాటుగా మార్చు కోవాలి

ప్రజాశక్తి - కొవ్వూరు

ప్రతి వ్యక్తి యోగ సాధనను అలవాటుగా మార్చుకోవాలని ఎంఎల్ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు సూచించారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయం నుంచి విజయ విహార్ సెంటర్ వరకు యోగాంధ్రా కార్యక్రమంపై అవగాహనా ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ సెంటర్లో విద్యార్థులు వివిధ రకాల యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగాతో ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చునని అన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు యోగాపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఒ రాణి సుస్మిత, మున్సిపల్ ఛైర్‌పర్సన్ భావన రత్నకుమారి, మున్సిపల్ మాజీ ఛైర్మన్ సూరపనేని చిన్ని, కమిషనర్ టి.నాగేంద్రకుమార్ పాల్గొన్నారు.

IN THE HON'BLE COURT OF THE XII ADDL.DISTRICT JUDGE AT: VISAKHAPATNAM
I.A. 450/2024 in O.S.246/2011

Between:
Allada Saraswathi @ Polamarasetti Saraswathi & another ...Petitioners/Plaintiffs
And:
Allada Seetha & others ...Respondents/Defendants

NOTICE

To,
R-3: Challa Padmavathi,
W/o. Sudhakar, Hindu,
aged 62 years, Housewife,
R/at P & T Colony, Rajahmundry,
East Godavari District
R-4: Nakkina Varalakshmi,
W/o. Sivakumar, Hindu,
aged 48 years, Housewife,
R/at. Ranasthalam, Srikakulam.

Please take notice that the above named petitioners/plaintiffs has instituted the above I.A. against both of you and the Hon'ble Court was pleased to order notice to R-3 & R-4 and the matter stands posted to **18-06-2025** for your appearance on that day **10:30 A.M**. you should appear before the afore said Hon'ble Court either in person or through an Advocate without fail, else the matter will be heard and determined in your absence, ex-parte as per law.
(By Order of the Hon'ble Court)
G. PRASADA RAO,
Advocate
Visakhapatnam,
Cell: 9248544949.

మహారాజశ్రీ 4వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
O.S. No. 9/2023

Between:
MCV Vehicle Finance, rep. by its Manager, S.Shyamalarao ***...Plaintiff***
AND
D-1: Koripalli @ Vipparthi Leela Rani, W/o. Vipparthi Manikantababu, D/o. Nageswara Rao, D.No. 43-4-11, Churchpeta, Rajahmundry - 533101, East Godavari District.
D-2: Vipparthi Manikantababu, S/o. Chitti Ramarao, D.No. 17-162, Gollapeta, Industrial Dowlaiswaram, Rajahmundry Rural - 533 124, East Godavari District.
D-3: Katta Narayana Kumar, S/o. Nageswara Rao, D.No. 5-59/E, 1st Street, Babanagar, Aava Road, Rajahmundry Urban - 533101, East Godavari District.
...1, 2, 3rd Defendants

పై నెంబరు దావాలో 1, 2, 3 ప్రతివాదులు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 30-6-2025 సంగరం తేదీ ఉదయం 10.30 నిగలకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
రాజమండ్రి **ఎ.రాజీవ్ రత్నం**
31-5-2025 అడ్వకేట్, రాజమండ్రి

మహారాజశ్రీ వెకేషన్ సివిల్ జడ్జి వారి కోర్టులో :: కాకినాడ
(మహారాజశ్రీ 1వ అదనపు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్), కాకినాడ వారి కోర్టులో సంబంధించిన కేసు)
I.P. No. 4 / 2025

Between:
Md.షరీఫ్, S/o. Md.గౌస్, జగన్నాధపురం, కాకినాడ ...పిటీషనర్
మరియు
గ్రంధి రామకృష్ణ మరియు ఆరుగురు ...రెస్పాండెంట్స్

కాకినాడ కాపురస్తులు మహమ్మద్ షరీఫ్, తండ్రి: మహమ్మద్ గౌస్ తనను ఇన్‌సాల్వెంట్ పర్సన్‌గా డిక్లేర్ చేయమని కోరుతూ పై కోర్టులో పై నెంబరు గల పిటిషన్ I.P. No.4/2025ను కాకినాడలో వెకేషన్ సివిల్ జడ్జి వారి కోర్టులో రెస్పాండెంట్లు అయిన కాకినాడ కాపురస్తులు (1) గ్రంధి రామకృష్ణ, S/o. వెంకట రామారావు, (2) శ్రీమతి ఏటూరి లోవతల్లి, W/o. వీరబాబు, (3) గంగిరి నాగేశ్వరరావు, S/o. అప్పన్న, విశాఖపట్నం కాపురస్తురాలు (4) శ్రీమతి సయ్యద్ అనీష్ సుల్తానా, W/o. షేక్ షకీల్ అహ్మద్, (5) సయ్యద్ బాజీఖాన్, S/o. తెలీదు, (6) వసంతుల ప్రతాప్ నాయుడు, S/o. సన్యాసినాయుడు మరియు (7) నీలి శ్రీనివాసరావు, S/o. తెలీదు, అనువార్లపై పై పిటిషన్ దాఖలు చేసియున్నారు. ఈ పిటిషన్‌లో ఎవరికైనను ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో సదరు అభ్యంతరములను కాకినాడ 1వ అదనపు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో దివి **11-07-2025** సంగరం ఉదయం గంగ **10.30** నిగలకు హాజరై తెలుపుకొనవచ్చును. లేనిచో శ్రీ కోర్టువారు పై పిటిషన్‌ను పరోక్షములో తీర్మానించెదరు. కావున అందరికి తెలియజేయడమైనది.
(శ్రీ కోర్టువారి అనుమతితో)
S.K.మొహిద్దీని, S. ఏజాజుద్దిన్
న్యాయవాదులు, డో.నెం.20-4-27, మొహిద్దిన్ వీధి
కాకినాడ **కాకినాడ-533 001**
ది.30-05-2025 **సెల్: 9440109900**

మహారాజశ్రీ 5వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
O.S. No. 10/2023

Between:
MCV Vehicle Finance, rep. by its Manager, S.Shyamalarao ***...Plaintiff***
Chikkala Pavan Kumar and Others ***...Defendants***
D-1: Chikkala Pavan Kumar, S/o. Govind, D.No. 17-22/1-26, Aademmadibba, Subbarayapuram, Rajahmundry 533101, East Godavari District.
...1st Defendant

పై నెంబరు దావాలో 1 ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 18-6-2025 సంగరం తేదీ ఉదయం 10.30 నిగలకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
రాజమండ్రి **ఎ.రాజీవ్ రత్నం**
31-5-2025 అడ్వకేట్, రాజమండ్రి

In the Court of the IV Additional Junior Civil Judge at Kakinada
O.S. No. 924/2024

Between:
Bank of India, Jawahar Street, Kakinada, rep. by its (Duly constituted Attorney) Chief Manager ***...Plaintiff***
AND
Beere Baby Saroja and Others ***...Defendants***
To:
D-1: Beera Baby Saroja, W/o. Beera Sudhakar, President, D.No. 58-11-33/1, Saivani Mahila Swashakti Sangham, Bodduvari Street, Jagannaickpur, Kakinada.
D-2: Beera Sangeetha, D/o. Beera Raju, Secretary, D.No. 58-11-33/1, Saivani Mahila Swashakti Sangham, Bodduvari Street, Valandapeta, Jagannaickpur, Kakinada.
D-3: Barri Priyanka, D/o. Barri Sankara Rao, Member, D.No. 58-10-2, Near Krishna Temple, Valandapeta, Jagannaickpur, Kakinada.
D-4: Beera Sukanya, D/o. Beera Sudhakar, Member, D.No. 58-11-33/1, Bodduvari Street, Jagannaickpur, Kakinada.
D-5: Barri Tulasibai, W/o. Hariswamy, Member, D.No. 58-11-6, Bhupathi vari Street, Jagannaickpur, Kakinada.
D-6: Barri Tulasi Devi, W/o. Barri Sankara Rao, Member, D.No. 58-10-2, Near Krishna Temple, Valandapeta, Jagannaickpur, Kakinada.
D-8: Vipparthi Sailu, W/o. Kanth Kiran, Member, D.No. 58-11-30/A, Bhupathivari Street, Valandapeta, Jagannaickpur, Kakinada.
D-9: Badeti Eswaramma, W/o. Nookaraju, Member, D.No. 58-3-12, Pendurti vari Street, Jagannaickpur, Kakinada.
D-10: Rachuri Chitti, D/o. Rachuri Apparao, Member, D.No. 37-6-46, Near Udipi Lodge, Tilak Street, Kakinada.

వాది బ్యాంకు వారికి రావలసిన బాకీ నిమిత్తం ప్రతివాదులైన మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో ప్రతివాదులైన మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు **ది. 17-06-2025వ తేదీకి వాయిదా వేసినారు.** మీకు ఆక్షేపణలు ఉన్న ఎడల మీరు ఆరోజు **ఉదయం గంగ 10.30 నిగలకు** పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి తెలియపరచు కొనవలెను. లేని ఎడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
Md.IMAM MOHIDDIN
Advocate, Kakinada
Cell: 98481 92759

బహిరంగ ప్రకటన

కాకినాడ జిల్లా, గొల్లప్రోలు మండలం, చేబ్రోలు గ్రామం, కొత్తపేట, డోర్ నెం. 2-76 కు చెందిన మట్ల సత్తిబాబు గారి భార్య మట్ల శివ లక్ష్మి కు చెందిన కాకినాడ జిల్లా, గొల్లప్రోలు మండలం, చేబ్రోలు గ్రామం తాలూకు డోర్ నెం. 3-80 సమీపంలో గల చగగలు 97 లు నివేశన స్థలం నా పేరు మీద రిజిష్టరు కాబడిన ఒరిజినల్ లింకు దస్తావేజు నెం. 1677/2011, ది. 30-5-2025వ తేదీన చేబ్రోలు నుండి పిఠాపురం ద్విచక్ర వాహనంపై వెడుతుండగా మార్గం మధ్యలో పడిపోయినది. కావున సదరు దస్తావేజు ఎవరికైనా దొరికిన ఎడల ఈక్రింది చిరునామాకు అందచేయమని కోరుతున్నాము.

మట్ల శివ లక్ష్మి
W/o. సత్తిబాబు, డోర్ నెం. 2-76,
చేబ్రోలు, గొల్లప్రోలు మండలం
కాకినాడ జిల్లా, సెల్: 8639082788

Before the Hon'ble District Consumer Commission II Rajamahendravaram, Andhra Pradesh
I.A. No. 141/2025 in C.C. No. 30/2025

Between:
O. Mahalakshmi, S/o Veerraju, Hindu aged years, Occ: Asst public prosecutor R/o: Sravanthi Apartment, Prakash nagar, and Rajamahendravaram -533101.
...PETITIONER/COMPLAINANT
AND
M/S. think and learn Pvt Ltd, being rep. by its directors and Others
...Respondents/ Opposite Parties
6. BYJU'S Tuition Centre - Rajahmundry, Rep by its manager, C/o 36-12-4, Sabbarapu, Guttulavari St, Innespeta, Rajamahendravaram, Andhra Pradesh 533101.
...6th Respondent/ Opposite Parties

NOTICE

Please take notice that the above petitioner filed the above against you and you are hereby summoned to appear in this Commission in person or by a pleader **on the 05-06-2025 at 10.30 A.M.** to answer the same with out fail other wise the Hon'ble Commission will pass the orders against you.
By Commission Order
A.SAI KIRAN KUMAR
Advocate, Rajahmundry
Rajahmundry E.G.Dist., A.P.
27-5-2025 Cell: 9703331555

పురపాలక సంఘ కార్యాలయము, కొవ్వూరు
ఆర్.ఓ.సి. నెం. 5(5)/2025/ఇ1 తేదీ.31-05-2025

ఇ-ప్రొక్యూరుమెంట్ షార్టు టెండరు నోటీసు

కొవ్వూరు కోర్టు ఆవరణలో మొత్తము రూ. 22.47 లక్షల విలువ గల అంచనాలతో టాయిలెట్స్ నిర్మించు పనిని అత్యవసరముగా చేయుటకు టెండర్లను ఇ-ప్రొక్యూరుమెంట్ ప్లాట్ పామ్ ద్వారా ప్రకటించబడినది. వివరములకు http://tender.e-procurement.gov.in దర్శించండి.

1) బిడ్ డాక్యుమెంట్ డౌన్ లోడ్ మొదలు : తేది.31-05-2025 సాయంత్రం గంగ 5.00 నుండి
2) బిడ్ డాక్యుమెంట్ డౌన్ లోడ్ ముగింపు : తేది.09-06-2025న సాయంత్రం గంగ 4.00 లకు
3) టెండర్లు దాఖలు చేయుటకు ముగింపు : తేది.09-06-2025న సాయంత్రం గంగ 4.30 వరకు
4) టెండర్లు తెరచుట : తేది.09-06-2025న సాయంత్రం గంగ 5.00 నుండి

సం/- **టి.నాగేంద్రకుమార్**
కమిషనర్
కొవ్వూరు పురపాలక సంఘము